లవ్ పోరీ

ఆమెకీ తనకీ మధ్య ఒక్క కిటికీయే అడ్డం.

అది తొలగిపోతే ఆమె తనకి దక్కుతుందా?

ఇలా ఎన్ని క్షణాలు యుగాలుగా తాను గడపాలి? పాలరాతి విగ్రహంలాంటి ఆమె శరీరం తనకి దగ్గరగా మరింత దగ్గరగా వచ్చేదెప్పుడు? అసలు అలా జరుగుతుందా?

కిటికీలోనుండి తదేకంగా రోడ్డు కవతల ఎదురింటి గుమ్మంలో నిల్చున్న అమ్మాయికేసి చూస్తూ తీవ్రంగా ఆలోచిస్తున్నాడు శ్రీధర్.

"హాయ్ రోమియో...ఏవంటోంది నీ జూలియట్?" అప్పుడే లోపలికి వచ్చిన చక్రవర్తి అడిగాడు.

నిశ్శబ్దంగా వున్న వాతావరణంలో తన ఆలోచనా తరంగాలకి కలిగిన భంగానికి చిరాకుపడి, అతనికి నోరుమూసుకోమని సైంజ్ఞ చేసి తిరిగి తన పనిలో నిమగ్నమయ్యాడు శ్రీధర్.

చక్రవర్తి ఘూస్ విప్పి ఓ మూల గిరాటేసి స్టై మీద కాఫీ నీళ్ళు పడేసి, బట్టలు మార్చుకుని కాఫీతో సహా వచ్చి ఈజీ ఛైర్‌లో కూర్చున్నాడు. మరికొంత సేపటికి ఉసూరుమంటూ వెనక్కి తిరిగి ఓ మూల వేసివున్న మంచంపైన కూలబడ్డాడు శ్రీధర్.

"వెళ్ళిపోయిందా లోపలికి?" కాఫీ కొద్దిగా తాగి అడిగాడు చక్రవర్తి.

"ఊ"

"కాఫీ తీసుకో"

"తీసుకున్నాడు శ్రీధర్.

"చూడు శ్రీ...ఒక్క ఆడదానికోసం ఇంతలా బెంబేలెత్తి పోవడం మగజాతికే అవమానం. ఆ అమ్మాయి అందంగా వుంది సరే...అది ఎవరైనా ఒప్పుకోవాల్సిన విషయమే కాదనను. కాని... కేవలం అందం సరిపోదుగా మనిషికి? చూడు-ఎదురింట్లో నీకు అందుబాటులో వుండడం మూలాన కలిగిన ఆకర్షణ ఇది. దీన్నే ప్రేమ అని నమ్మి ఆరోగ్యాన్నిలా నాశనం చేసుకోవడం అవివేకం."

"అవున్లే ఎన్నైనా చెబుతావ్ నీకేం? నీ మొహానికెప్పుడైనా ఎవరినైనా ప్రేమించి వుంటేగదా తెలిసేది. పోనీ-మన్నన్నట్టిది ఆకర్షణే అయినా నేననుభవిస్తున్నది మాత్రం నరకం. లాభంలేదు చక్రం... బృంద లేనిదే నేనెంతోకాలం జీవించను."

"బృందెవరు?"

"ఆమె పేరు బృంద."

"పేరు కూడా తెలుసుకున్నానన్నమాట...భలే...ఒక స్టెప్పు ముందు కెళ్ళావ్."

"ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకోకపోతే నా జీవితం వ్యర్థం చక్రం."

"నీకేవన్నా పిచ్చా? వాళ్ళంతస్థేమిటి? నీ అంతస్థేమిటి? ఇలాంటి గది బహుశ వాళ్ళ నౌకర్లకుండి వుండాలి."

"నాన్సెన్స్. ప్రేమకి అంతస్థులు అడ్డు రావు చక్రం.'

"చాల్లేరా మాయింగ్ గన్ డైలాగులు. అది పరస్పర ప్రేమైతే నిజంకానవచ్చేమో...ఇలాంటి వన్ వే ట్రాఫిక్‌లో కాదు."

"నువ్వెన్నైనా చెప్పు...నేనా అమ్మాయిని మర్చిపోవడంగాని, ఊహల్లోనైనా దూరం చేసుకోవడంగాని అసంభవం. ఎలాగైనాసరే...

"ఆమె పేరు బృంద"

"పేరు కూడా తెలుసుకున్నానన్న మాట... భలే... ఒక స్టెప్పు ముందు కెళ్ళావ్..."

"ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకోకపోతే నా జీవితం వ్యర్థం చక్రం"

"నీకేవన్నా పిచ్చా? వాళ్ళ అంతస్థేమిటి? నీ అంతస్థేమిటి?"

ఆ అమ్మాయి పరిచయం సంపాదించుకోవాలి. ఒరేయ్ మంచి స్నేహితుడిగా నాకో చిన్న హెల్ప్ చేయరా ప్లీజ్..."

"దాదాపు రెండు నెలలనుండీ వాళ్ళా ఇంట్లోకి వచ్చిన నెల రోజుల్నుండీ నీ వరస చూస్తున్నా. ఇదిలాగే కొనసాగితే నాశనమై పోతావ్."

"నీ ఇష్టం వచ్చినట్టు అను. నువ్వెన్నన్నా పడతాను. నాకు మాత్రం నువ్వు సహాయం చేయవలసిందే. తప్పదు."

కాసేపు మౌనంగా కాఫీ తాగుతూ కూర్చున్నాడు చక్రవర్తి.

కాఫీ కాగానే గ్లాసు కడిగి పెట్టేసి వచ్చి తిరిగి ఈజీ చెయిర్‌లో వాలాడు.

"సరే...ఏం చెయ్యమంటావ్?"

"ఒక్కసారి ఆ అమ్మాయికి నా బాధంతా నిండిన సందేశం అందించగూడదూ?"

"సరే...ఆ ప్రయత్నమూ కానీ...ఏం చెప్పను?"

"చెప్పొద్దులే...రాసిస్తా అందించెయ్."

ఉలిక్కిపడ్డాడు చక్రవర్తి.

"ప్రేమ లేఖా?"

"అవును."

"మైగాడ్..."

"ఏం?"

"మూతి పళ్ళు రాలగొడితే? ప్రేమించింది నువ్వూ, రాసేది నువ్వూ, పళ్ళు రాలేది నాకూనా? నావల్ల కాదు."

"ఒరేయ్ బాబ్బాబూ...ప్లీజ్ కాళ్ళు పట్టుకుంటాను."

కాసేపు ఆలోచించాడు చక్రం.

"అబ్బే...సరిపోదురా..."

"పోన్లే...నీకేం కావాలంటే అదిస్తా."

"ఏం కావాలన్నా?"

"ఆ...నా శక్తిలో వున్నది."

'సరే...లెటరందించడమేగా నేను చేయవలసింది?"

"అవును...తిరిగి సమాధానం కూడా తేవాలి మరి..."

"అంతేగా?"

"అంతే..."

తిరిగి కాసేపాలోచించాడు చక్రం.

"సమాధానం ఎలాంటిదైనా నేను చేసిన ఈ హెల్ప్‌కి నాకిష్టమైన దిస్తావుగా?"

"ఏం కావాలి నీకు?"

"ఒక్క లెటరేగా? మరీ అక్కర్లేదులే...నా సెలెక్షన్‌లో హోటల్ భోజనం...సమాధానం పాజిటివ్ అయితే సినిమా కూడా...అదీ నా సెలక్షనే...ఓ.కే.?"

"ఓ.కె."

వెంటనే కాగితం, కలం అందుకున్నాడు శ్రీధర్.

అది ప్రారంభం అయింది ఓ నిరంతర సందేశ వాహనికి...ఒకే వైపు నుండి. ప్రతి ఉత్తరానికీ బదులుగా బృంద ఉత్తరాన్ని ముక్కలు ముక్కలుగా చింపేసిందనే వార్త తెచ్చేవాడు చక్రవర్తి.

అలాంటి ఒక్క వార్తకి కూడా చలించలేదు శ్రీధర్.

విక్రమార్కుడిని మించిన పట్టుదలతో అలా రాస్తూనే వుండి పోయాడు. ఆ రోజు వర్షం పోరున కురవసాగింది.

మంచం మీద పడుకొని పైన ఫేనుకేసి చూస్తూ ఆలోచించ సాగాడు శ్రీధర్.

అప్పటికి దాదాపు పది ఉత్తరాలు పంపాడు తను బృందకి. అన్నీ

5-7-91 ఆంధ్రజ్యోతి వారపత్రిక

వాళ్ళ ఇంట్లోని చెత్త బుట్టలోకి చేరినట్టే తెలిసింది.

ఏం చెయ్యడం? మర్చిపోవడానికేమాత్రం వీల్లేకుండా వుందే. కళ్ళు తెరిచినా మూసినా ఒకే రూపం...బృంద...ఆమె తననింతగా నిర్లక్ష్యం చేసినా తన గుండె ఆగిపోదేం?

అతనలా ఆలోచిస్తుండగానే చక్రవర్తి వచ్చాడు. వర్షంలో బాగా తడిసి వున్నాడు. అతణ్ణి చూడగానే టీ కలిపి తెచ్చాడు శ్రీధర్. అప్పటికే పొడి బట్టలు ధరించి కూర్చున్నాడు చక్రవర్తి. టీ అందించాడు శ్రీధర్.

''హ్మ్...బాగానే కలుపుతావురా టీ...'' ఒక సిప్ తాగి అన్నాడు చక్రవర్తి.

ఇచ్చావా?''

''ఇలా ఎన్నాళ్ళు ఆఫీసు మానేసి ఆలోచిస్తూ కూర్చుంటావ్?''

''ఇచ్చావా?''

''సంధ్యాలో మంచి పిక్చరుట. వెళదమా?'

''నేనేదో అడుగుతుంటే నీ ఇష్టం వచ్చినట్టేదేదో మాట్లాడ తావే? ఇచ్చావా లేదా?''

''ఇచ్చాను.''

''ఎవంది?''

''రమ్మంది.''

''నిజంగా?'' ఆనందానికి బదులు అనుమానమే వుంది శ్రీధర్ మాటలో

''లేకపోతే ఏవిట్రా? ఇవ్వలేదు. అసలామె ఇంట్లో లేదు. అయినా ఇచ్చినా లాభమేముంది? ఇదివరకట్లాగే ఇదీ చింపేసేది. ఒరేయ్...నీ ప్రేమ కాదుగాని నా పరువు కూడా పోగొడుతున్నావ్. ఒక్కోసారీ ఉత్తరం ఇచ్చేప్పుడు ఆమె కళ్ళలో నాపై కనిపించే అసహ్యం భరించలేకుండా వున్నాను. ఇంక నావల్ల కాదు.''

''అలా అనకురా. ఏదో ఒకరోజు బృంద నాకే దక్కుతుందనే నమ్మకం నాకుంది.''

''పీ ఖర్మ.''

ఉసూరుమంటూ తిరిగి మంచం మీద కూలబడ్డాడు శ్రీధర్.

సరిగ్గా అప్పుడే తలుపులు దభాల్న తోసుకుంటూ లోపలికొచ్చాడు కేశవ్...

''హాయ్ ఫోక్స్...ఎలా వున్నారు?'' రెయిన్ కోట్ విప్పి తలుపుకి తగిలిస్తూ అన్నాడతను.

''హాయ్ కేశవాయనమః వర్షం ఎందుకా అనుకున్నాను. ఇదుకే నన్నమాట'' నవ్వుతూ అన్నాడు చక్రవర్తి.

''ఏమిట్రా ఇంత హుషారుగా? టీ తీసుకుంటావా?'' శ్రీధర్ అడిగాడు.

''ఇచ్చే వాళ్ళుండాలేగాని పుచ్చుకొనే వాడికి కొదవేమిటి లోకంలో? తే...'' శ్రీధర్ టీ తీసుకొచ్చాక చప్పరించి తృప్తిగా తలపంకించి, అప్పుడు చెప్పాడు నింపాదిగా తాను వచ్చిన పని కేశవ్...

''మాఫాదొకడు చాలా దారుణంగా పడ్డాడురా...''

''ఎక్కడ?''

''ప్రేమలో... ఆ విషయంలోనే వచ్చాను మీ దగ్గరికి''

సంభాషణ చక్రవర్తి, కేశవ్‌ల మధ్యే జరుగుతుంది.

టాపిక్ తన కిష్టమైంది కావడంతో ఆసక్తిగా చస్తూ, వింటూ కూర్చున్నాడు శ్రీధర్.

''అతనెవరో ప్రేమలో పడితే మా దగ్గరికెందుకు రావడం?''

''ఈ విషయంలో నన్ను మధ్యవర్తిగా నియమించాడు. వాకు సహాయం చేయగలిగింది మీ ఇద్దరే''

''సోది మాని పాయింటుకి రా...''

''అయితే విను... బృందను మీరు కదిపి, అతనికి పరిచయం చేయాలి''

''ఏ బృంద?'' చక్రవర్తి భృకుటి ముడిపడింది.

ఉలిక్కిపడి మరింత అలర్ట్‌గా కూర్చున్నాడు శ్రీధర్.

''ఏ బృందో అయితే మీరెందుకు?... మీ నెయిబర్... ఆ ఎదురింట్లో వుండే అమ్మాయి''

నిముషం పాటు భయంకరమైన నిశ్శబ్దం ఆ గదిలో.

చక్రవర్తి సాలోచనగా చూశాడు కేశవ్ కేసి.

''హ్మ్... ఇదేదో ఆలోచించవలసిన విషయమే... ఓ సిగరెట్ వుంటే ఇలా పారెయి... చెబుతాను''

జేబులు తడుముకున్నాడు కేశవ్.

''లేవే... అయిపోయాయి... పోన్లే. నేను నీకో సిగరెట్టు బాకీ... ఇప్పుడు చెప్పు.''

శ్రీధర్ బుర్ర వేగంగా ఆలోచించసాగింది. ఫ్లాష్‌లా తట్టిందతనికా ఆలోచన.

''అవును గాని కేశూ... మీ వాడికా అమ్మాయి ఎంత కాలంగా తెలుసు?'' అడిగాడు గబుక్కున.

అతని ప్రశ్నకి ఆశ్చర్యంగా చూశారిద్దరూ కూడా.

''వారం పది రోజులుగా. ఏం?''

''లవ్ ఎట్ ఫస్ట్ సైటా?''

''అవును. అసలు పెళ్ళనేదే చేసుకోనని భీష్మించుకూర్చున్న వాడికి వున్నట్టుండి ప్రేరణ కలిగించిందామె. అఫ్‌కోర్స్... బాగానే వుంటుందనుకో...'' అన్నాడు కేశవ్.

'బాగానే ఏమిటి నీ పిండాకూడు. అలాంటి అందాన్ని ప్రపంచమంతా వెదికినా చూడగలవురా ఫూల్' అని మనసులోనే అనుకుని పైకి గంభీరంగా ''ఇంకా ఏమేం తెలుసా అమ్మాయి గురించి'' అడిగాడు శ్రీధర్.

''ఏవీ తెలీదనేగా నేను మీ దగ్గరికొచ్చింది!'' అన్నాడు కేశవ్.

''అదన్న మాట సంగతి. అయితే అసలు విషయం తెలియదన్నమాట''

''ఏవిటది?''

''ఆ అమ్మాయికి మతి స్థిమితం లేదు... పిచ్చిది.''

''వాట్?''

''అవును''

''నాన్సెన్స్... అంత అందంగా వుంది''

''అంటే ఏవిటి? పిచ్చివాళ్ళందంగా వుండకూడదనా? అందమైన వాళ్ళకి పిచ్చి పట్టకూడదనా?''

''కాదనుకో... కాని... నిజమా?''

''కాదురా. అబద్ధం. లేకపోతే ఏవిటి? ఇలాంటి విషయాల్లో అబద్ధం ఆడవలసిన అవసరం నాకేవిటి?''

'నీకున్నదే అది' అన్న భావం కనిపించింది ఆసక్తిగా చూస్తున్న చక్రవర్తిలో.

''ఓర్నీ. ఇది వింటే మా వాడి గుండె ఆగిపోతుందే...''

''అలా అయితే ఆగిపోకుండా కదుపుతూ నిల్చుని చెప్పు... లేదా... మాట్లాడమంటే మాట్లాడతాను. ఆ అమ్మాయి తల్లిదండ్రులు మీ వాణ్ణి కళ్ళకద్దుకుని ఇస్తారా అమ్మాయిని''

తరవాత రెండు క్షణాలకన్నా లేదక్కడ కేశవ్.

''ఏవిట్రా అది అలా చెప్పావ్ వాడికి?'' చక్రవర్తి అడిగాడు అతని వంక అదోలా చూస్తూ.

-టి.కె.సుబ్రమణ్యం



''ఆ అమ్మాయికి మతిస్థిమితం లేదు ... పిచ్చిది.''

''నాన్సెన్స్ అంత అందంగా వుంది.''

''అంటే ఏవిటి? పిచ్చి వాళ్ళందంగా వుండకూడదనా? అందమైన వాళ్ళకి పిచ్చి పట్ట కూడదనా?''

5-7-91 ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక

"పీడా వదిలింది. లేకపోతే- బృంద కావాలంట బృంద. ఒరేయ్ చక్రీ... ప్రేమించిన అమ్మాయిని దక్కించుకోవడానికి అబద్ధాలాడినా ఫరవాలేదురా"

అవతలి వారు కూడా మనని ప్రేమించినప్పుడది నిజం కావచ్చేమో... కాని ఇక్కడ కేసు అలా లేదే..."

"తప్పక విజయం సాధిస్తాను లేరా!"

"ఈలోగా ఆ అమ్మాయికి సంబంధాలొస్తే..."

"ఆ విషయం వాకు తెలిస్తే చెడగొట్టడానికైనా వెనక్కెళ్ళను... ఇంక చాల్లే... వూరికే నెగెటివ్ పాయింట్స్ మాట్లాడి నన్ను డిప్రెస్ చేయకు" విసురుగా కిటికీ దగ్గరికి చేరాడు శ్రీధర్.

ఆ కిటికీ లోంచి అలాగే చూస్తూ కాలం గడిపేస్తున్నాడు శ్రీధర్.

బృంద ఎదురింట్లో దిగి ఏడు నెలలూ, అతనా అమ్మాయిని చూసి ప్రేమించడం ప్రారంభించి నాలుగు నెలలూ, ఉత్తరం రాయడం మొదలు పెట్టి మూడు నెలలూ దాటాయి.

గత వారంగా ఉత్తరాలు రాయడం కూడా మానేశాడతను.

శ్రీధర్‌కి విజయవాడ ట్రాన్స్‌ఫర్ ఆర్డర్స్ వచ్చాయి. కనీసం బృందని చూసే అవకాశాన్ని కూడా ఇలా ఆఫీసు తనకి దూరం చేయడం భరించలేకపోయాడు. ఏం చేయాలో పాలుపోని స్థితిలో గింజుకున్నాడు. ఇంకా వారం రోజుల్లో అతను వెళ్ళి విజయవాడలో జాయిన్ కావాలి అన్నప్పుడు జరిగిందది.

ఆ రోజు నీరసంగా ఇల్లు చేరాడు శ్రీధర్.

"ఏరా? నీరసంగా వున్నావేం?" అడిగాడు చక్రవర్తి.

"వచ్చేవారమే ప్రయాణం." ఉసూరు మంటూ కుర్చీలో కూలబడ్డాడు.

"టీ తీసుకుంటావా?"

"లేదొకేసారి భోం చేసేద్దాం"

"భోం చేసి సినిమా కెళదామా?"

"ఒద్దురా. మనసేం బాగాలేదు."

"ఏం? ఎందుకు బాగాలేదు?"

"...ముందు కొట్టిస్తానంటే చెబుతా..."

"సరేలే... చెప్పు"

"నీకు తెలియందేముంది? ఇంకో వారం రోజుల్లో వెళ్ళిపోవాలి. బృంద విషయం ఇంకా తేలలేదు... అంతే."

"ఓ... అదా?"

చక్రవర్తి టేబుల్ కేసి నడిచాడు.

"శ్రీ... నువ్వు భరించగలవంటే నీకో న్యూస్ చెప్పాలి."

"ఏవిటది?"

"ముందు మాటివ్వు... ఈజీగా రిసీవ్ చేసుకుంటానని"

"సరే... ప్రామిస్... ఏవిటది?"

"ఇది చూడు..."

టేబుల్ మీది నుండి పెళ్ళి పత్రికోటి తీసి అందించాడతనికి.

బృందకీ, ఎవరో గోవిందానికీ జరిగే వివాహానికి ఆహ్వానం అది. శ్రీధర్ కళ్ళెదుట ప్రపంచం తలక్రిందులై, సామర్‌సాల్ట్ చేసి పెద్ద పోల్‌వాల్ట్ తరువాత హైజంప్ చేసింది.

అప్రతిభుడై నిల్చున్నాడు.

"పద... నీ తనివితీరా మందు కొడుదువుకాని..." అవసరమనుకుంటే ఓ స్లీపింగ్ కోటూ, శాలువా, పైపూ కూడా కొనుక్కొని ఆకులు పూర్తిగా రాలిన చెట్టు కోసం వెదుక్కుందువు గాని' అని మనసులో అనుకుంటూ బయటకు లాక్కెళ్ళాడు చక్రవర్తి.



రచయిత చిరునామా:
టి. కె. సుబ్రమణ్యం
ప్లాట్ - 3, బ్లాక్-1
(గ్రౌండ్ ఫ్లోర్)
లక్ష్మీ అపార్ట్‌మెంట్స్,
సయిదాబాద్,
హైదరాబాద్
500 659

కొందరికి ఏడు యుగాలు గానూ, కొందరికి ఏడు క్షణాలుగానూ, కొందరికి ఏడే రోజులుగానూ వారం గడిచి శ్రీధర్‌ని విజయవాడ చేర్చేసింది.

క్రొత్తవూరిలో, కొత్త ఆఫీసులో కొంగ్రొత్త వాతావరణంలో సెటిల్ కావడానికి అతనికి మరో నెల పట్టింది.

ఆ నెల రోజులలో అతనికి చక్రవర్తి దగ్గరి నుండి ఉత్తరాలేం రాలేదు. అతనూ రాసే తీరిక లేక వూరుకున్నాడు.

అసలు హైదరాబాదు గురించి ఆలోచించే తీరిక కూడా లేకుండా గడిపాడు. రాత్రి ఒంటరిగా పడుకున్న క్షణాల్లో మాత్రం బృంద జ్ఞాపకాలు విపరీతంగా కలవరపెట్టేవి అతణ్ణి.

నెమ్మదిగా ఆ జ్ఞాపకాలు కూడా తెరల నెమకకి తప్పుకోసాగాయి.

విజయవాడ చేరిన రెండవ నెలలోని రెండవ వారంలో వచ్చిందా వుత్తరం చక్రవర్తి దగ్గరి నుండి...

"డియర్ శ్రీ...

ఉత్తరాలేం లేవేంటి? ఎలా వున్నావ్?

ఇక్కడంతా క్షేమమే...వర్షాలు ప్రారంభం అయ్యాయి. నిన్ను చాలా మిస్ అవుతున్నాను.

ఇప్పుడింత హఠాత్తుగా ఈ ఉత్తరం రాయడానికింకో కారణం వుంది. నాలో ఈ మధ్య నెమ్మదిగా తెలత్తుతున్న గిల్టీ ఫీలింగ్ పోవడానికి ఇది ఒక్కటే మార్గమనిపించి రాస్తున్నాను.

ఆ మధ్య మాటల్లో ప్రేమించిన అమ్మాయిని దక్కించుకోవడం కోసం ఏమైనా చేయవచ్చని నువ్వూ, అది అవతలి వ్యక్తి సహకారం కూడా వున్నప్పుడు కావచ్చని నేనూ అనుకోవడం గుర్తుంది కదూ? నిజం శ్రీ... అందుకే నారబద్ధాలాడైనా పెళ్ళి చేయమన్నారు పెద్దలు. కేశవ్ స్నేహితుడికన్నా ముందుగా నువ్వు బృందను ప్రేమించడం వల్ల అతనికి అబద్ధం చెప్పాన్. అయితే నీ కన్నా ముందు నుండీ దాదాపు రెండు సంవత్సరాల క్రితం నుండీ బృంద నెరుగుదును నేను. ఆమె కజిన్ బ్రదర్ నా మిత్రుడు. మా పరిచయం స్నేహం అయ్యాక నాలో జరుగుతున్న నిరంతర సంఘర్షణకి, ఆమె పట్ల నాలో పెరుగుతున్న ప్రేమే కారణమని గ్రహించాను. అయితే నా భావన ఆమెకెలా తెలియజేయాలా అని తపన పడుతూండగా నువ్వామెకి రాసిన ప్రేమలేఖలు, వాటిలోని చక్కటి భాష, శైలి, నా కెంతో ఉపయోగపడ్డాయి.

అందుకే అంతవరకూ నిన్ను పూర్తిగా నిరుత్సాహపరుస్తూ వచ్చిన నేను క్రమంగా నా స్ట్రెస్ తగ్గించాను. అబద్ధాలాడాను. ఆమె రియాక్షన్ గురించి. ఆ రోజు చూపించిన శుభలేఖ కూడా ఫ్రాడే... నువ్వు విజయవాడెళ్ళి పిచ్చెక్కిపోతావేమోనని అలా చేశాను. నీ మనసు పూర్తిగా డైవర్ట్ చేయడానికి... క్షమిస్తావనదే ఆశ... అన్నట్టా శుభలేక నా నారవ అబద్ధం... అయిపోయింది... నారబద్ధాలాడేశాను. పెళ్ళి చేసుకోబోతున్నాను. వచ్చే నెల ఇరవై అయిదవ తారీఖున బృందకీ, నాకూ పెళ్ళి. ఇద్దరం కలిసి పంపుత

మొదటి శుభలేఖ నీకే... వస్తావు కదూ?

నీ

చక్రం (ప్లస్ 'బృంద')

కవర్‌లోని శుభలేఖ వెక్కిరిస్తోంది. ★

కోరమాండల్
సిమెంట్స్ లిమిటెడ్ వారి
భీమ సిమెంట్